## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 139

# ఒక ఎత్తబడు విశ్వాసమును స్వీకరించుము

## (Receive a Rapturing faith)

"ఏలయనగా దేవుని వలన ప్రేమింపబడిన సహోదరులారా, మీరు ఏర్పరచ బడిన సంగతి, అనగా మనువార్త, మాటతో మాత్రము గాక శక్తితోను, పరిశుద్ధాత్మతోనూ, సంపూర్ణ నిశ్చయతతోను మీయొద్దకు వచ్చియున్న సంగతి మీకు తెలుసు. మినిమిత్తము మేము మీ యెడల ఎట్టి వారమై యుంటిమో మీరెరుగుదురు. పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవ మందు మీరు వాక్యము నంగీకరించి మమ్మును ప్రభువును పోలి నడుచుకొనినవారైతిరి." (1 థెస్స 1:4-6).

దేవుని యొక్క ప్రవక్తకు వేయబడిన ప్రశ్న దయచేసి వివరించండి. కారణమేమనగా, సరిగ్గా ఒక చిన్న సంఖ్య ప్రజలే ఎత్తబడుటలో వెళతారని నీవు చెప్పావు. అదే ఈ భూమి మీద మార్పు చెందనైయున్నవారు. యేసు అన్నాడు..

"ఇరుకు ద్వారమున ప్రవేశించుడి. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దానిని కనుగొను వారు కొందరే." (మత్తయి 7:13-14). ఇప్పుడు ప్రభువు నందు విశ్వాసముంచిన ప్రజలు మరియు ప్రవక్త భోధించిన విధానములో నమ్మని ప్రజల సంగతి ఏమిటి ?

వారు దీనిని నమ్మవలసిన పనిలేదు. నేను భోధించిన విధానములో వారు దానిని నమ్మవలసిన పనిలేదు. వారు రక్షించబడతారా? అవును, వారు ప్రభువును నమ్మినట్లైతే రక్షించబడతారు. చూడండి? వారు దానితో సమ్మతించకుండా ఇలా చెప్పినట్లైతే," ఆయన వాక్యమై యున్నాడని నేను నమ్మను. ఇది సరియైయున్నదని నేను నమ్మను. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును "నేను నమ్మను", అప్పుడు దాని భావమేమనగా, వారు దేని కొరకు నేతృత్వము వహించుచున్నారో, అది చూపుతుంది. అదే మహాశ్రమల కాలము. అయితే వాక్యమును దాని యొక్క పరిపూర్ణతలో అంగీకరించువారు, నేను దానిని భోధించినందువల్ల కాదు, కారణము బైబిలు ఆ రీతిగా చెప్పి యున్నది. దానిని అంగీకరించు వారు స్వతంత్రులుగా చేయబడ్డారు. కారణము వాక్యము ఇది వరకే తీర్పు తీర్చియున్నది. (1)

ఇప్పుడు, అయ్యలారా, అంత్యకాలమునకు సూచన ఇదియేనా? (2) మనము ఎక్కడ జీవించుచున్నాము? ఇది రోజులో ఏసమయమైయున్నది? రాత్రి గుండా, చింతతో కుస్తీపట్టేవాడు, సమయము ఎంతయై యున్నదో చూచుటకు, వెలుగు పైకి వచ్చుట కొరకు, లేచి గడియారమును త్రిప్పి చూసినట్లుగా యున్నది. నా ప్రార్థనా యేమనగా, “దేవా, మేము వెలుగును త్రిప్పుదము గాక”

అయ్యలారా, నాకు తెలియదు, నా సోదరులుగా, నేను కేవలము మీతో యధార్థముగా వున్నాను. నాకు తెలియదు. ఇది సమయమేనా? మర్మమంతా సమాప్తమై యున్నదా? బూర ఊదుట అంతా సమాప్తమైనదా? నిజముగా ఆ ఏడు ఉరుములు, వాటి శబ్దములు వినిపించుటకు సమయమై యున్నదా? (ప్రకటన 10:1-7) ఆయన వచ్చినపుడు, ఏకముగా ప్రాగుచేయబడిన చిన్న గుంపు, ఎత్తబడు విశ్వాసమును పొంది, ఎత్తబడుటలోనికి వెళ్ళుతుందా? “ఏలయనగా. మనము మార్పు చెందుదుము”. ఆ దేవుని యొక్క దూతలు వచ్చినంత వేగముగా, “ఒక్కక్షణములో, ఒక రెప్పపాటులో, నిద్రించిన వారితో కూడా ఏకమై మధ్యాకాశములో ప్రభువును ఎదుర్కొనుటకు కొనిపోబడుదుము.” (1 థెస్స 4:13-18) (2)

అప్పుడు, కనీసము ఏమాత్రము వ్రాయబడని, మర్మయుక్తమైన ఉరుములు ముందుకు వచ్చుచున్నవి. అది నిజము ఎత్తబడు విశ్వాసములోనికి తెచ్చుటకొరకు, ఈ చివరి దినములలో ఏడు ఉరుములు బయలు పర్చబడతాయని నేను నమ్ముతాను, కారణము ఇప్పుడు తిన్నగా మనము కలిగియున్న దానితో, మనము దానిని చేయలేము. అక్కడ ఇంకా ఏదోమనము ముందుకు అడుగు వేయవలసియున్నది, కనీసము దైవిక స్వస్థత కొరకేమనము తగినంత విశ్వాసమును కలిగియుండ లేకపోవు చున్నాము. ఈ భూమి మీదనుండి పైకి, తుడిచి పెట్టుకొని పోయే, ఒక్క క్షణములో మార్పు చెందు, తగినంత విశ్వాసమును మనము తప్పక కలిగియుండ వలసియున్నది. ప్రభువు చిత్తమైన యెడల, కొద్దిసేపటిలో, అది ఎక్కడ వ్రాయబడి యున్నదో, కొద్ది సేపటి తరువాత మనము కనుగొందాము (1 కొరింథీ 15:51-58). (3)

ఇప్పుడు మలాకీ 4 మరియు ప్రకటన 10:7లోని ఈ వర్తమానికుడు, రెండు కార్యములను చేయబోవుచున్నాడు: మలాకీ 4 ప్రకారము పిల్లలయొక్క హృదయములను, తండ్రులతట్టు తిప్పుతాడు. రెండు ప్రకటన 10 ప్రకారము ఏడు

ముద్రలలో కలిగియున్న ప్రత్యక్షతలను, అనగా ఏడు ఉరుముల యొక్క మర్మములను అతడు బయలు పర్చుతాడు. దైవికముగా బయలు పర్చబడిన, ఈ మర్మములైన సత్యములే, అక్షరాలా ఈ పిల్లల హృదయ ములను, పెంతికొస్తు తండ్రులవైపు త్రిప్పుతాయి. (మలాకీ 4:5-6) ఖచ్చితముగా అలాగుం టుంది.(4)

దేవుని యొక్క వాక్యప్రకారము, పెంతికొస్తుయుగము యొక్క అంతములో, మనము తప్పక ఒక వర్తమానికుని పొందవలసి యున్నది, దీనిగుండా మీకు దానిని చూపుటకు దేవుడు నాకు సహాయము చేయునుగాక, ఆ వర్తమానికుడు, ఆ బయటవిడిగా విడిచిపెట్టబడిన చివరలను తీసుకొని, దేవుని యొక్క రహశ్యము నంతా, ఎత్తబడు సంఘము కొరకు బయలు పసరుచును (దానియేలు 12:4,9-10). (3)

గమనించండి, వర్తమానికుడు వర్తమానమును ప్రకటించుటకు ఆరంభించిన ఆది నమే, మొదటి ఈడ్పు, స్వస్థత, రెండవ ఈడ్పు, ప్రవచనము, మూడవ ఈడ్పు, వాక్యపమును విప్పుట, మర్మమములు బయలు పర్చబడినవి. వాక్యమును బయలు పర్చుటలో, ప్రవక్తల కంటె, ఇంకెంత మాత్రము ఉన్నతమైన క్రమములేదు (ఆమోసు 3:6-7) ప్రవక్త సత్యమని ఋజువు చేయబడే ఒకే మార్గము వాక్యమై యున్నది. గుర్తుంచుకోండి, మూడవ ఈడ్పునగా వాక్యములో ముద్రించబడిన దాచబడిన సత్యమును బయలుపర్చుటయే, ముద్రలు తెరవబడుటయై యున్నది. నీవు దానిని చూడగలవా? (5)

కాబట్టి ఒక మనిషి విశ్వాసము ద్వారా జీవిస్తున్నపుడు, విశ్వాసముద్వారా నడుస్తున్నప్పుడు నాభావము విశ్వాసము యొక్క సారము, ఏమనగా, అతడు లోకము నుండి వేరుచేయబడిన వాడై, క్రీస్తుయేసులో ఒక నూతన సృష్టిగా మారతాడు (2 కొరింథీ 5:17) అక్కడ, ఇప్పుడు మీరు వధువు యొక్క పధార్ధమును పొందుచున్నారు. ఇప్పుడు, ఎత్తబడు స్థితిలోనికి మీరు వచ్చుచున్నారు. దానిభావము మనలో ప్రతి ఒక్కరికై యున్నది, కేవలము సంఘకాపరి, పెద్దలు, దర్మకర్తలు మాత్రమే కాదు, దాని భావము సంఘమునకు కూడాయైయున్నది. ప్రతి వ్యక్తి ఒంటరిగా లోకములో దేవునితో నడుస్తాడు. ఈ రాజ్యములోనికి నీవు బాప్తిస్మమును పొందియున్నావు. నీవు మరియు దేవుడు తప్ప అక్కడ ఇంకెవరునులేరు (1 కొరింథీ 12:13), ఆయన ఆజ్ఞలను జారీచేస్తాడు, నీవు వాటిని పాటిస్తావు. ఆయన ఏమి చెప్పినను, అక్కడ

ఏమాత్రము సందేహవు లేకుండా నీవు తిన్నగా ముందుకు నడుస్తావు. ప్రభువు దీనిని చెప్పినట్లైతే, ప్రపంచములోనే ఎవ్వరూ దానికి బయట, నీతోమాట్లాడలేరు, నీవు అలాగునే తిన్నగా ముందుకు వెళతావు. ఇప్పుడు నీవు పరిపూర్ణమైన విశ్వాసము లోనికి, తప్పిపోని పరిపూర్ణమైన పరిపూర్ణతలోనికి వస్తున్నావు. అది ఎన్నడూ తప్పిపోదు. అవును, ఆయన పరిపూర్ణమైన విశ్వాసముతో, ఆయన వారికి మర్మముగా యుంటాడు, ఇప్పుడు పరిపూర్ణ విశ్వాసము కలిగిన వారితోను అది అలాగునేయున్నది. వారు ఇతరులకు మర్మమై యున్నారు. దానిని ఆలోచించుము! దేవుని యొక్క వాక్యము హృదయాలోచనలను వివేదిస్తుంది. "ఏలయనగా దేవుని వాక్యము సజీవమై బలము గలదై రెండంచులుగల ఎటువంటి ఖర్గముకంటెను. వాడిగా యుండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించు నంతమట్టుకు దూరచు హృదయము యొక్క తలంపులను ఆలోచలను శోధించుచున్నది". (హెబ్రీ 4:12-13). వాక్యము శరీరధారి ఆమెను! హల్లెలూయ! భౌతికమైన సూచనల ద్వారా, పధార్ధముల సూచనల ద్వారా, వానుసారమైన సూచనల ద్వారా, మానవశరీరములో వాక్యము పరిపూర్ణముగా పనిచేయుచూ పరిపూర్ణ విశ్వాసమును పరిపూర్ణమైన ఎత్తబడుట కొరకు, నీకు తెచ్చుచున్నది.

ఇది మూడవ ఈడ్పులోనికి వచ్చుచున్నది! నేను దానిని నమ్ముచున్నాను. ఇప్పుడు ప్రార్ధనా వరుసగుండా దాటిన వారిని, ఒక యధార్ధమైన ప్రశ్నను నేను మిమ్ములను అడుగ గోరుచుచున్నాను. మీ మీద చేతులుంచ బడినప్పటి నుండి, అక్కడ మీలో ఏదో సంభవించి యున్నదని, మీరు నిజముగానమ్ముచూ, ఇప్పుడు దానిని సృశిస్తారా? మీ చేతులను ఎత్తండి! అక్కడే ఆదియున్నది. దీని కొరకే మనము కనిపెట్టి యున్నాము. ఇప్పుడు అది సరిగ్గా మొగ్గలు తొడగభోవుచున్నది. చూడండి? నేను ఒక ఉద్దేశ్యము కొరకు దీనిని చేశాను. నేను ఒక్క దాని కొరకు పనిచేస్తున్నాను, చూడండి, ఇది ఈ విశ్వాసము యొక్క ఆదీనములో, తిన్నగా వెనుకనుండి ప్రారంభించి, తిన్నగా లోనికి వచ్చుటకు ఆరంభమవుతుంది, చూడండి, విశ్వాసము ఆ విధమైన పట్టులోనికి వీచుట, ఆదిమునుపు (5) ఎన్నడూ మీరు గమనించియుండలేదు. విశ్వాసము కాదు, కాని ఒక పరిపూర్ణమైన విశ్వాసము, ఇక్కడ పైకి నిర్మించబడింది. పరిపూర్ణ మైన హృదయముతో, పరిపూర్ణమైన దేవుని, ఒక పరిపూర్ణమైన వాగ్దానమును

ఆయన పరిపూర్ణమైన వాక్యము ద్వారా, దానిని నిలబెట్టుకొనుటను గమనించండి. అది రెండంచుల వాడియైన ఖడ్గముగా, హృదయము యొక్క తలంపులను నివేదించుచున్నది. ఏమిటి? ఇప్పుడు మనము పరిపూర్ణతలోనికి వస్తున్నాము కారణమేమనగా, ప్రజలు ఎత్తబడుట కొరకుగాను, దీని యొద్దకు వచ్చియున్నారు. అది ఇప్పుడు తిన్నగా దానిని నిలిపి పట్టు కొనుచున్నది, ఆ సంఘము పరిపూర్ణమైన ఎత్తబడు విశ్వాసములోనికి వచ్చుట కొరకు కనిపెట్టుచున్నది. దాని కొరకు ఎదురు చూచుచున్నది. దాని భావము ఏమనగా, అది నన్ను క్రిందికి ఎంతో క్షవరము చేసినట్లు భావముగా యున్నది. అది నీకును ఎంతో భావముగా యున్నది, కాని ఏకముగా దేవుని కృపను బట్టి మనము దానిని చేయగలము. ఆమెన్ (6)

ఇప్పుడు నేను తప్పక సువార్తీకరణలో కొనసాగాలి. నాకు సరిగ్గా మొదటి సారిగా అజ్ఞాపించబడి యున్నట్లుగా, నేను ముందుకు కొనసాగాలి. అందుచేత, మీరు వాక్యమును కలిగియున్నారు. ఎలా నిలబడాలో, దేని కొరకు ఎదురు చూడాలో మీకు తెలుసు. నేను తప్పక సువార్తీకరణలో ముందుకు కొనసాగాలి. మరియు, నా స్నేహితులారా, మౌనముగా ఉండండి, సరిగ్గా ముందుకు కదులుచూ యుండండి. కారణము ఆ ఘడియ వడిగా సమీపించుచున్నది. అప్పుడు ఏదో జరిగించబడ వలసి యున్నది.

ప్రతి ఒక్కరికి అది తెలుసు, కారణము, మొదటిది నిశ్చయముగా గుర్తించబడి యున్నట్లుగా, రెండవది కూడా అలాగునే గుర్తించబడుతుంది. మీరు నిజముగా లోతుగా ఆలోచించినట్లైతే, ఆత్మ సంబంధులైన మీరు, బైబిలు చెప్పినట్లుగా," బుద్ధిగల వానిని లెక్కింపనిమ్ము", మూడవదిగా ఆస్తి గుర్తించబడుతుంది. చూడండి? అది ఎక్కడ యున్నదో మీకు తెలుసు కాబట్టి మూడవ ఈడ్పు ఇక్కడున్నది.

అది ఎంతో భయముగా వుంది, అదేమనగా, నేను తప్పక దానిని గూర్చి (6) ఎక్కువ చెప్పకూడదు. ఆయన ఆరంభములో నాకు చెప్పినట్లుగా, "దీనిని గూర్చి ఏమియు చెప్పవద్దు" అన్నాడు. అది దానికై అది మాట్లాడుతుంది. నేను ఇతరులకు దానిని వివరించుటకు ప్రయత్నము చేసి, ఒకపొరపాటు చేశాను. ఇదే ఆ విషయము, అదేమనగా, నా ఉద్దేశ్యములో... ప్రభువా, దీనిని గూర్చి నాకు చెప్పు అని నేను

అడుగలేదు. 'ఇది ఎలాటి కార్యముగా ఉంటుందనగా, అది వెళ్ళిపోవుటకు, ఎత్తబడు విశ్వాసముగా యుంటుంది.

నేను తప్పక కొంచెము సమయము నెమ్మదిగా యుండాలి. ఇప్పుడు గుర్తుంచుకోండి, ఈ టేపును ఎవరు వినుచున్నప్పటికి, తిన్నగా నా సేవలో ఎలాటి మార్పును మీరు చూస్తారనగా, వెనుకకు ఆగిపోవుట, పైకి వెళ్ళుటకాదు, వెనకకు అగిపోవుటను మీరు చూస్తారు. ఇప్పుడు మనము తిన్నగా అదే యుగములో యున్నాము, అది ఇంకెంత మాత్రము ముందుకు వెళ్ళలేదు, అది వెళ్ళలేదు. అది ఈ పైన సంభవించువరకు, పైకి పట్టబడుటకు, మనము ఒక్క నిమిషము కనిపెట్టవలెను. అయితే, అది తేటగా గుర్తించబడియున్నది. (7)

నాకు గుర్తున్నది, అనది దిగువున 1933 సం. జూన్ నెలలో అక్కడ నిలబడి యుండగా. పెద్ద వెలుగు అక్కడ ప్రకాశించినది. ఆయనన్నాడు. "బాప్తిస్మమిచ్చు యోహాను నా మొదటి రాకడను సూచించుటకు పంపబడినట్లుగా క్రీస్తు యొక్క రెండవ రాకడను సూచించుటకు, ఒక వర్తమానముతో నేను నిన్ను ప్రపంచమునకు పంపి యున్నాను." ప్రపంచ మంతటా అది వెళ్ళియున్నది. ప్రతి పర్యతము మీద దరిదాపుగా పదిహేను సంవత్సరములుగా, ఉజ్జీపపు మంటలు నిర్మించబడి యున్నది. దేశముల గుండా ఈ వైపునుండి ఆ వైపువరకు, దైవిక స్వస్థతలు, దేవుని శక్తి, పునరుద్ధరణ ప్రదర్శించబడినది.

ఇప్పుడు, అదిగో, సంఘమును ఎత్తబడు విశ్వాసములోనికి, మహిమలోనికి తీసుకొని వెళ్ళుటకు, ఆమె ఆ చివరి మర్మమును తాకుటకు సిద్ధముగా యున్నది అది వర్తమానములలో ఉంచబడియున్నది. మనము నిజముగా అంత్యకాలములో యున్నాము. మనము దానిని గూర్చి మాట్లాడియున్నాము. అయితే ఇప్పుడు ఆది మనపైకి కదిలియున్నది. అవును. అవునండి. ఇక్కడ ఒకటున్నది. అది నిజము (8).

మనము సంతోషముగా యుండవద్దా? మనము చింతించవలసిన ఒక్క విషయములేదు. ఒక్కసంగతి లేదు. మనము క్రీస్తులో లంగరు వేయబడి యున్నాము. పరలోకపు స్థలములలో కూర్చొండియున్నాము (ఎఫెసీ 2:4-7). ఇప్పుడే ఎత్తబడు

కృపలోనికి పట్టబడియున్నాము. క్రీస్తు యేసులో పరలోకపు స్థలములలో, ఆయన సన్నిధిలో కూర్చొనియున్నాము, మరణము సహితము మనలను తాకలేదు. లంగరు వేయబడ్డాము. మనలను ఏదియు భాధించదు, కేవలము భద్రపర్చబడిన వారమై, ఆయన రాకడ కొరకు ఎదురు చూస్తున్నాము. దీనిని బట్టి మనము కృతజ్ఞులమై యున్నాము. (9).

"ఆ ఒక్క విషయము నిశ్చయమైయున్నది. దేవుడు వాగ్దానమును చేసి యున్నాడు. దేవుడు తన వాగ్దానమును నిలబెట్టుకొంటాడు. వారంటారు, "ఇది ఎలాగు సంభవిస్తుంది? ఎత్తబడు కృష్ణతో పైకి వెళ్ళటానికి, ఎలా ఆయన ఒక గుంపు ప్రజలను ఏకముగా చేస్తాడు?". ఆయన దానిని ఎలాగు చేస్తాడో నాకు తెలియదు. ఆయన ఎలా దానిని చేస్తాడో అడుగుట, అది నావని కాదు నాపని యేమనగా దాని కొరకు సరిగ్గా సిద్ధపడుటయే. ఆయన దానిని వాగ్దానము చేశాడు. అది సంభవించబోవు చున్నది. వాక్యము ద్వారా ఆయన సంఘమునకు కోటవేసి యున్నాడు. (10)

ఇప్పుడు మనము జీవించుచున్న చివరి దినములలో దేవుని యొక్క ఆత్మ బద్దలగు ఒక సమయము కొరకు నేను ఎదురుచూస్తున్నాను, సంఘములోనికి మరొక అల కొరకు, అది రాకముందు, ఎత్తబడు విశ్వాసము కొరకు నేను ఎదురుచూస్తున్నా మరియు సమస్తము దాని కొరకు తిన్నగా కూర్చొనుచున్నది. వాక్యము తప్పక మనలో ప్రాధాన్యతను కలిగియుండుఎ సమయములో, మనమున్నామని నేను నమ్ముతాను (కొలస్సీ 1:16-20) మనసిద్ధాంతములను మన తలంపులను ప్రక్కకు పెట్టి, తిరిగి వాక్యము నొద్దకు మనము తిరిగి వచ్చే సమయమైయున్నదని నేనునమ్ముతాను. (11)

ఇప్పుడు గుర్తుంచుకోండి, అదేమనగా క్రీస్తు మృతులలో నుండి లేపబడి మనమధ్య యున్నాడు. మరియు దానిని మీ మనసులోనికి తీసుకోండి, క్రీస్తు మృతులలో నుండి లేపబడి మనమధ్యలో యున్నారు. ఇప్పుడు, అన్ని రకములైన కదలికలను మనము చూశాము, కేకలు వేయుట, దేవుని స్తుతించుట; అవన్నీ మంచివే. మనము భాషలతో మాట్లాడి, ప్రవచించి యున్నాము. అవన్నీ చేశాము.

మనము వాటన్నిటిని చూసియున్నాము. అదిమంచిదే. తిన్నగా దానితో అదివస్తుంది. కానీ, గుర్తుంచుకోండి, చివరి కార్యము దైవికసన్నిధి, దానికై అది వాక్యమే. ఆయన వాక్యమై యున్నాడు. శిరస్సు, వాక్యము, అదిశరీరము నొద్దకు వచ్చుచున్నది. చూడండి? తరువాత ఆవాక్యము, హెబ్రీ 4911లో చెప్పింది, "దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను, వాడిగా యుండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది". ఇప్పుడు ఆలేఖనమును తీసుకొని వెనుక ప్రవక్తల యొక్క ప్రారంభము నుండి దానిని దూర్చుచు, యేసు క్రీస్తువరకు తిన్నగా క్రిందకు దానిని దూర్చుతూ, అది అదే విషయము కాదేమో చూడండి, అదే విషయము, ఆయన మెస్సీయాగా ఎరగబడ్డాడు.

ఇప్పుడు, ఇక్కడ యున్నఎవరో మెస్సీయా కాదు, పరిశుద్ధాత్మ్యడే మెస్సీయ్యాయై యున్నాడు. క్రీస్తు మరియు పరిశుద్ధాత్ముడు ఒక్కరే, కాబట్టి అది ఇక్కడ యున్నది. సరిగ్గా శరీరములో పనిచేయుచూ ఎత్తబడు కృపకొరకు శరీరమును సిద్ధపర్చుతున్నది. స్నేహితులారా, దానిని నమ్మండి. (12)

ఇప్పుడు, మనము పునరుత్థానము చెందినవుడు మొదటిగా సంభవించునది ఏమనగా.... (కొలస్సీ 3:1-4). మొదటిగా పునరుత్థానములోనికి వస్తుంది, అది నిద్రించిన వారి యొక్క పునరుత్థానము (1థెస్స 4:13-17)

అక్కడ ఒకమేల్కోల్పు సమయముంటుంది, భూమి యొక్క దూళిలో నిద్రించుచున్న వారు. పాపములో నిద్రించుచున్న వారు కాదు, ఏలయనగా వారు తిన్నగా ముందుకునిద్రిస్తారు, మరొక వెయ్యి సంవత్సరములు వారు మేల్కొనరు (ప్రకటన 20:4-6). మొదటగా భూమి యొక్క ధూళిలో నిద్రించుచున్నవారు. మేల్కొంటారు. మరియు ఈ మధ్యమైన శరీరములు, ప్రభువు యొక్క ఎత్తబడు కృపలో అమర్త్యతను ధరించుకొంటాయి (1 కొరింధీ 15:51-54). వారు ఏకముగా ప్రోగవుట ఆరంభమగుచుండగా, అప్పుడు నజీవులమై నిలిచియున్న మనము మార్పు చెందుతాము. ఈ మధ్యమైన శరీరములు మరణమును చూడవు. కాని అకస్మాత్తుగా అక్కడ ఒక ఊడ్చివేయ బడుట యుంటుంది, మరియు మనము మార్పుచెందుతాము.

మీరు అబ్రహాము యున్నట్లుగా తిరిగి, ఒక వృద్ధుని నుండి యవ్వనస్థునిగా, ఒక వృద్ధ స్త్రీ నుండి ఒక యవ్వనస్త్రీగా మార్పుచెందుతాము. ఈ ఆకస్మికమైన మార్పుఏమిటి? మరియు కొంచెము సేపటిలో నీవు ఒక తలంపువలె ప్రయాణము చేస్తావు, అప్పుడు నీవు ఇది వరకే పునరుత్థానము చెందిన వారిని చూడగలవు. ఓ, ఎలాటిఘడియ అప్పుడు మనము వారితో ఏకమై, మధ్యాకాశములో ప్రభువును ఎదుర్కొనుటకు వారితో కలసి కొనిపోబడుదుము. (1) ఆత్మసంబంధమైన అంతరిక్షవ్యోమగామి, క్రీస్తుల్లో ప్రవేశించి, వాక్యము యొక్క చివరిక్షణ ములను వింటున్నాడు అమెన్. ఇప్పుడు లూథరని వారైన మీరు, బాప్టిస్టు వారైన మీరు, మరియు ప్రెస్బిటేరియన్లు తప్పక కేకలు వేయాలి. వాక్యము యొక్క చివరిక్షణములను గమనించండి.

ఓ.. అయ్యో! వాక్యము యొక్క చివరి క్షణముల లెక్కింపు! వారు పరలోకము వైపు ప్రయాణమయ్యారు. చంద్రుని వైపుకాదు. వారు ఎంతో వేగముగా చంద్రుని దాటిపోతారు, " దానిని కనీసము చూడదు. ఓ అయ్యో! చివరిక్షణముల కొరకు కనిపెట్టు చున్నారు! అవునండి. చివరిక్షణముల కొరకు కనిపెట్టుట నిజమైయున్నది. వారు ఏమి చేస్తున్నారు? వారు ఎత్తబడు కృపలో, క్రీస్తులో చుట్టబడియున్నారు. వారికైవారు, ఏమియు చెయ్యలేదు. విధ్యలేని వారిని, లోకములోని వెర్రివారిని, వారిని తీసుకొని, దానిలో ఆయన యొక్క వ్యోమగాములను చుట్టియున్నాడు (1కొరింధీ 1:26–28) మరియు ఎగిరిపోవుటకు పరిశుద్ధాత్మతో వారిని శక్తిమంతులుగా చేసి యున్నాడు. ఈ ప్రపంచము వెనుక విడువబడుతుంది. అది నిజము, ఎగిరిపోవుట! ఇప్పుడు, చూడండి, సంఘము పరిశుద్ధాత్మయొక్క శక్తితో పైకి కదులుచున్నది. అది మనలను నీతిమంతులుగా తీర్చిన పరిశుద్ధాత్మయే పరిశుద్ధాత్ముడు శుద్ధిచేస్తాడు. పరిశుద్ధాత్ముడు నింపుతాడు. పరిశుద్ధాత్ముడు ఎత్తబడు విశ్వాసమును ఇస్తాడు, చూడండి, మనము పైకి కదులుచుండగా (13)

అది "యెహోవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు", యైయున్నది. కారణము అదే యోవేలు 2:23–26లో చెప్పాడు. దేవుడు, "పునరిద్ధరించబోవుచున్నాడు". లూథరన్ యుగము సంఘమును పునరుద్ధరించలేదు, అది ఒక సంస్కరణను ప్రారంభించింది. వెస్లీయుగము పునరుద్ధరించలేదు. పెంతికొస్తు యుగము పునరుద్ధరించ లేదు. అయితే దేవుడు పునరుద్ధరించవలసి యున్నది. కారణము ఆయన తన

సొంత మాటను నిరాకరించలేదు. ఇది సంఘము యొక్క పునరుద్ధానము కాదు, ఇది "పునరుద్ధరణ"మై యున్నది. దేవుడు సంఘమును తిరిగి తిన్నగా ప్రారంభములోని పెంతికొస్తునకు తీసుకొనివెళతాడు. ఇప్పుడు ఎందుకు మనకు పునరుద్ధరణ అవసరమో, యోవేలు. 2:25లో గమనించండి. మిడుత చీడపురుగు, గొంగళి పురుగు, వసర పురుగులు, వేరు తప్ప సమస్తమును తినివేసినవి, మరియు చిన్న కాండము మిగిలి యున్నది (యోవేలు 1:2-4) ఈ పురుగులన్నియు ఒక్కటేనని, మరియు భిన్నమైన దశలలో యున్నట్లు మనకు చెప్పబడింది. అది నిజము. అది సంస్థలలో ప్రత్యక్ష పర్చబడిన క్రీస్తువిరోధి ఆత్మయై యున్నది. అదే యుగముల గుండా సంమశాఖలు, మరియు తప్పుడు సిద్ధాంతములు వేరు మరియు దంటు పునరుద్ధరించబడబోవు చున్నది. దేవుడు ఒక క్రొత్త సంఘమును నాటబోవుటలేదు, కాని అసలైన ఎఆయన చెట్టును తిరిగి అసలైన విత్తనము నాటబడుటకు తెచ్చుచున్నాడు. యోవేలు 2:23లో చెప్పబడినట్లుగా, ఉపదేశము ద్వారా, "తొలకరి", వర్షము ద్వారా, దానిని చేయు చున్నాడు. తరువాత వచ్చేది "పంట వర్షము", లేక ఎత్తబడు విశ్వాసము (4)

దేవా, మా అవిశ్వాసమును మన్నించండి. ప్రభువా, దానిని మానుండి తీసివేయండి. మేము ఎత్తబడు కృపను పొందబోవు చున్నాము. అది గో అమర్మయుక్తమైన ఉరుములు ఉరిమినపుడు, సంఘము పైకి తీసుకొనబడుతుంది, ప్రభువా, దానిని తీసుకొనుటకు మేము సిద్ధముగాయున్నాము. దానిని దయచేయుము, వాక్యము ద్వారా మమ్మును శోధించండి. ప్రభువా. మమ్మును దానిలోనికి చూడనివ్వండి, మేము తప్పిపోయామని చూడగలిగినట్లైతే...... (15)

"బ్రెన్హాం సోదరుడా, నన్ను ప్రార్ధనలో గుర్తుంచుకొనుము. ఎలాగైనేను నేను అక్కడ ఉండగోరుచున్నాను. బ్రెన్హాం సోదరుడా, నేను దానిని తప్పిపోవుట నాకు ఇష్టము లేదు. నేను పరీక్షించుచున్నాను. నేను చేయగలిగిన సమస్తమును నేను చేస్తున్నాను. అయినను ఇప్పుడు నా కొరకు ప్రార్థించండి. మీరు ప్రార్థిస్తారా?" ప్రభువు నిన్ను దీవించునుగాక. ఇప్పుడు దానిని గూర్చి ఆలోచిస్తు యుండగా, కొంచెము ప్రార్థించి, ఇలా చెప్పండి, అది నీ హృదయములో యున్నది. చూడు, ఏదో అలాగును నీవు స్పృశిస్తున్నట్లైతే, అది నీ హృదయమును జలతరింప చేస్తున్నట్లైతే, అది అదేయై యున్నది. అదే ఆ గుణలక్షణము దానికై అది తన్ను తాను తెలియ చేసుకొనుటకు ప్రయత్నము చేయుచున్నది. (16)

నీవు పరిశుద్ధాత్మ కొరకు ఆకలి గొనుచున్నంత నిశ్చయముగా, అది నీలోయుండి, ఏదో నిన్ను లాగుచున్నది, అదే దేవుని యొక్క ఉద్దేశ్యము, నీ జీవితములో తప్పక నెరవేర వలసి యున్నది. "నీవు వారిలో ఒకడవైనందుకు సంతోషముగాలేవా? "నాకు పరిశుద్ధాత్మ కావాలని ఏదో మీ హృదయములో లాగుచున్నదని ఎరిగినవారైన, ఇక్కడున్న ప్రజలు మీరుకాదా, ప్రభువా, నా హృదయములోనికి నీవు కావాలని చెప్పువారు కాదా? దానికి కారణమేమనగా, దేవుడు గొర్రెపిల్ల యొక్క జీవగ్రంధములో, జగత్తు పునాధికి ముందే మీ పేరులను యుంచి యున్నాడు. (ప్రకటన 13:8) ఆయన దానిని చెప్పాడు. "మొదటగా నా తండ్రి ఆకర్షించితేనేగాని గాని ఎవ్వడును నా యొద్దకు రాదు." (యోహాను 6:44), మరియు నా యొద్దకు వచ్చు వారందరికి నేను నిత్యజీవమునిస్తాను." (మోహాను 6:37-40, యోహాను 10:27-28). నిత్యజీవమనగా 'ఏమిటి? పరిశుద్ధాత్మయే, నిత్యజీవమైయున్నాడు. ఆ మాటను తీసుకొని గ్రీకు భాషలో చూడండి, అది "జో", అని చెప్పబడింది. "జో", అనగా పరిశుద్ధాత్ముడై యున్నాడు. "తండ్రినాకు అనుగ్రహించిన వారందరూ నా యొద్దకు వత్తురు." మరియు నా యొద్దకు వచ్చు వారందరికి, నేను పరిశుద్ధాత్మను ఇస్తాను, మరియు అంత్యదినమున అతనిని లేపుతాను. నేను దానిని చేస్తాను", " అని ఆయన చెప్పాడు. అతడు లేపబడవలసియున్నది, ఏలయనగా అతడు నిత్యజీవమును కలిగి యున్నాడు. అతడు రావలసియున్నది. దేవుడు ఏలాగున ఎంతమాత్రము చావడో, అతడును చావడు.... (17)

అక్కడే తమ దివిటీలలో నూనె కలిగియున్న అయిదుగురు బుద్ధిగల కన్యకలున్నారు. ఎత్తబడు విశ్వాసము, అన్ని సూచనలను, అద్భుతములను, ప్రవచనములను, మరియు సమస్తమును నమ్ముచున్నవారు (మత్తయి 25:1-13), మరియు ఆ శేషము నుండి కత్తిరించబడిన ఎ ఈ అయిదుగురు తీసుకొనిపోబడ్డారు. మరియు మిగిలిన కన్యకలు, వారు ఇంకనూ కన్యకలే, వారు తప్పిపోరు, కాని శ్రమల కాలము గుండా వెళతారు. వారన్నారు. "మీ నూనెలో కొంచెము మాకియ్యుడి, ఇప్పుడు పరిశుద్ధాత్మ మాకు కావాలి." జెకర్యా 4:1-3, మరియు, హ, యాకోబు 5:14, అది పరిశుద్ధాత్మకు ప్రాతినిధ్య వహిస్తున్నదని అందరికి తెలుసు. ఆ కారణమును బట్టియే, ఇప్పుడు పరిశుద్ధాత్మకు ప్రాతినిధ్యం వహిస్తున్న నూనెతో మనము వారిని అభిషేకిస్తాము (18)

హల్లెలూయ! ఇప్పుడు గమనించండి. మధ్యాకాశములో వివాహమునకు మీరు వెళ్ళు: చున్నారు. ముందు నిర్ణయము, అర్హతలేని కృప, అను వివాహపు కట్టును నీవు ధరించుచున్నావు.. నీ సొంతగా అర్హత లేని కృపయొక్క వివాహపు కట్టు, దేవుడు స్వయముగా దానిని చేశాడు.. జగత్తు పునాధికి ముందే ఆయన నిన్ను ఎరిగి యున్నాడు. కాబట్టి వివాహపు కట్టును నీ మీదయుంచి యున్నాడు. అక్కడ ఆగ్రంథములో నీ పేరును ఉంచియున్నాడు. ఎలాటి ఒక కృతజ్ఞత నిచ్చుట! హల్లెలూయ ! మన దేవునికిస మహిమ (19) గుర్తుంచుకోండి, అది ప్రేమ ద్వారా వస్తుంది. ఏలయనగా ఆయన ప్రేమయై యున్నాడు (1 యోహాను 4:16)

ఇప్పుడు కేవలము మీ జీవితాన్ని ఆయనకు లోపరచండి. ప్రేమ, ప్రేమ, ఆయనను ప్రేమించండి. ఆయన మనకొరకు ఏమిచేశాడో చూడండి. అది ప్రేమ ద్వారాయై యున్నది. ప్రేమ విధేయతను తెస్తుంది. ప్రేమ ప్రణయమును తెస్తుంది. ప్రేమ వివాహమును తెస్తుంది. అక్కడ కేమనము సాగిపోవుచున్నాము, అదే గొర్రెపిల్ల వివాహోత్సవపు విందు (ప్రకటన 19:6-9) రక్షకుడు నన్ను పిలుచుటను నేను వింటాను. ఆయనన్ను ప్రేమిస్తున్నాడు, నేనును ఆయనను ప్రేమిస్తాను! ఇప్పుడు సరిగ్గా మీ హృదయమంతటితో, ఏదో తియ్యనైనది సరిగ్గా నీ హృదయములోనికి వచ్చుటను నీవు సృశిస్తావు. అదే పరిశుద్ధాత్ముడు. (రోమా 5:5) (20) ప్రభువైన యేసు, జీవమునకు గొప్ప యజమానుడా, గొర్రెల యొక్క కాపరి, ముందుకు రండి, ప్రభువా. ప్రజలు ఆకలిగొనుచున్నారు. వారు దప్పిగొనుచున్నారు. ప్రభువా, సంవత్సరాలుగా అది సంభవించవలెనని నేను కోరియున్నాను. బహుశ అది సంభవించునుగాక, మరొక్కసారి, ప్రభువా, మరొక గొప్ప ఆత్మ యొక్క కదలిక! ప్రభువా, మరొక్కసారి, లోనికి వెళ్ళుటకు సంఘము ఎత్తబడు విశ్వాసమును పొందును గాక. ప్రభువా, దానిని దయ చేయుము. ప్రభువా, నీవు మాతో యున్నావని మాకు తెలియపర్చుకోండి. మరియు దాని కొరకు మేము నిన్ను స్తుతిస్తాము.

Reference:

"Questions & Answers" (64-0823M),COD par. 155-156, 58

"Is THis the Sign of the End, Sir"(62-1230E), par.225,417

"The First Seal" (63-0318), Seal's Book pg. 128, par 44-45

"Laodicean Church Age", Church Age Book pg.327

"The Anointed Ones at the End Time" (65-0725M), par. 262

"Perfect Faith" (63-0825E), par. 114, 159, 184

"Countdown" (64-0209), par.77-78, 175

"Look Away To Jesus" (63-1229E), par. 40-44

"Absolute" (62-1230M), par.225-226

"Perseverance" (63-0113E), par,12

"The Token" (63-1128), par. 24.

"Jehovah Jireh Part 1 (64-0402), par. 193-196.

"Church Age Book pg.379

"The Second Seal" (63-0319), par.351 The Future Home" (64-0802), par 503-504.

"What Was The Holy Ghost Given For" (59-1217), par.27, 56

"Questions & Answers On Genesis" (53-0729), par. 27,56

"The Invisible Union of the Bride of Christ" (65-1125), par.277

"Token" (63-0901M), par 446-448 "Once More" (63-1117), par.177

Spiritual Building - Stone No. 64 (New 2017) from the Revealed Word of this‘“‘hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick | work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P.,Pin-521 230,

Cell: 8919519207 email: dkattupalli@@gmail.com